## 'ధరణి' రైతుకు పాస్‌పోర్టు మాదిరి..



కురవి : సీఎం కేసీఆర్ రైతుకు అందించిన అద్భుతమైన కానుక ధరణి. మా నాన్నకు మూడున్నర ఎకరాల భూమి ఉండగా, అన్నకు ఎకరంన్నర, నాకు ఎకరంన్నర, అమ్మకు అరెకరం వచ్చింది. ధరణి పుణ్యమాని ఎమ్మటే పాస్‌పుస్తకాలు వచ్చినయ్. ధరణి పుస్తకం అంటేనే రైతుకు పాస్‌పోర్టు మాదిరి.. బ్యాంక్‌కు వెళ్లగానే పైరవీలు లేకుండా రుణం ఇచ్చిండ్రు. కాంగ్రెసోళ్లు చెప్పే మాయమాటలు నమ్మితే.. మళ్లీ పైరవీకారుల చుట్టూ రైతుల ప్రదక్షిణలు చేయాల్సిందే. అసలు ఆ రోజుల్లో భూమి దున్నేది ఒకరైతు అయితే కాగితాల్లో మరొకరిపేరు మీద ఉండేది. ధరణి లేకుంటే మళ్లీ రాబంధుల రాజ్యం వస్తది. రైతుకు కష్టం రావొద్దని, భూమిపై మనకు మాత్రమే హక్కు కల్పించిన దేవుడు సీఎం కేసీఆర్.

*–బానోత్ రమేశ్, రైతు, కంచర్లగూడెం తండా*

## రైతులు బాగుపడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు



దంతాలపల్లి: రైతులు బాగుపడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. మూడు గంటల కరెంట్‌తో పొలాలు సాగు కావు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వడంతో 5హెచ్‌పీ మోటర్లను వాడుతున్నం. రైతులందరూ ఒకేసారి 10హెచ్‌పీ మోటర్లను చాలు చేస్తే ట్రాన్స్‌ఫార్మర్ పేలి, సబ్‌స్టేషన్‌పై భారం పడుతుంది. దీంతో ఇండ్లలో కూడా కరెంట్ కష్టాలు వస్తాయి. సీఎం కేసీఆర్ పుణ్యమాని పంటలు మంచిగ పండుతున్నయ్. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేండ్లలో గతంలోని ఇబ్బందులన్నీ తొలగిపోయాయి. రైతులమంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాం. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు వింటే మళ్లీ ఆగమై గోసపడుతాం.

*–గుగులోత్ పోట్యానాయక్, రైతు, తూర్పుతండా*



## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నర్సింహులపేట, నవంబర్ 21: మరిపెడ పట్టణంలో మంగళవారం జరిగిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాయి. సుమారు 10వేల మంది నృత్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ తరలివెళ్లారు. కార్యక్రమంలో టేకుల యాదగిరెడ్డి, మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, యల్లు మధుసూదన్‌రెడ్డి, కాల్సానీ దామోదర్‌రెడ్డి, సత్తిరెడ్డి, శంకర్‌గౌడ్, గుగులోత్ రవి, మధురెడ్డి, వెంకన్న, వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

***కేసీఆర్ సభకు నాయకులు, ప్రజాప్రతినిధులు***

డోర్నకల్: మరిపెడలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు డోర్నకల్ మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల నుంచి భారీగా ప్రజాప్రతినిధులు, నాయకులు తరలివెళ్లారు. వారిలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, జడ్పీటీసీ పొడిశెట్టి కమలా రామనాథం, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

***మరిపెడ నుంచి భారీగా..***

మరిపెడ: మరిపెడలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మున్సిపాలిటీతో పాటు, మండలంలోని గ్రామాల ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తానంచర్ల, రాంపూరం, వీరారం, బీచ్‌రాజుపల్లి, ఉల్లేపల్లి, బురహన్‌పురం, పురుషోత్తమయాగూడెం, నీలికుర్తి, రాంపూరం, చిల్లంచర్ల గ్రామాల నుంచి భారీగా వెళ్లారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు, ఎంపీపీ అరుణా రాంబాబు, జడ్పీటీసీ రవీంద్రనాయక్, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతీ భద్రయ్య, ఎస్‌డీ లతీఫ్ పాల్గొన్నారు.



డోర్నకల్: సీఎం సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు



మరిపెడ: సీఎం కేసీఆర్ సభకు వెళ్తున్న పార్టీ శ్రేణులు

## టీబీ ల్యాబ్ పరిశీలన

డోర్నకల్, నవంబర్ 21: డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీబీ ల్యాబ్‌ను మంగళవారం ప్లాన్ ఇండియా సప్లై రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా టీబీ మందుల స్టాక్, రోగుల వైద్యం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీబీ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యాధికారిణి సద్విజ, సీహెచ్‌వో వీరబాబు, సూపర్‌వైజర్ వెంకన్న, ఎస్‌టీఎల్ఎస్ మంగీలాల్, జయరాం ఉన్నారు.



ల్యాబ్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న శ్రీనివాస్



దంతాలపల్లి: గున్నేపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు



మరిపెడ: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బుచ్చిరెడ్డి

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

నర్సింహులపేట, నవంబర్ 21: నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలు, తండాల్లో పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌కు ఓటు వేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ చెరువులు, కుంటలకు సాగునీరు తీసుకొచ్చారని, ఏ తండాలో చూసినా అద్దంలా మెరుస్తున్న తారు రోడ్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ యాకన్న, నాయకులు, నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి, లింగారెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మరిపెడ: గాలివారిగూడెంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్న నారెడ్డి కవితారెడ్డి, నాయకులు

### ఇంటింటా సంక్షేమ పథకాలు

డోర్నకల్: సీఎం కేసీఆర్, డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ పాలనలో నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందిందని 13వ వార్డు కౌన్సిలర్ పోటు జనార్దన్ అన్నారు. మంగళవారం వార్డులో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో ను వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. యువకులు, వృద్ధులు, మహిళలకు స్పష్టంగా వివరించారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జాల రమేశ్, శేఖర్, గౌస్‌పా షా, ఖాదర్, మత్తయ్య, ఉపేందర్, పెంటయ్య పాల్గొన్నారు.

### దంతాలపల్లిలో జోరుగా ప్రచారం


దంతాలపల్లి: బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోరుతూ మంగళవారం నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలు, తండాల్లో ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

మరిపెడ: సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని మున్సిపల్ వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి 13వ వార్డులో కాంగ్రెస్‌కు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బుచ్చిరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే మరిపెడ ప్రగతి సాధ్యమన్నారు. పట్టణంలో రూ.120 కోట్లతో సుస్థిరమైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానికేతరులకు నియోజకవర్గంలో స్థానం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి వీరారెడ్డి, మోహన్‌రెడ్డి, చింతల వెంకన్న, కుడితి వెంకటరెడ్డి, వెర్మరెడ్డి రమేశ్‌రెడ్డి, గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, కురివి మధు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే రెడ్యాతోనే సమగ్రాభివృద్ధి

బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా నాయకురాలు నారెడ్డి కవితారెడ్డి అన్నారు. మండలంలోని గాలివారిగూడెంలో రెడ్యానాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు పేదలకు ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు.



డోర్నకల్: 13వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ జనార్దన్



నర్సింహులపేట: జయపురంలో ప్రచారం నిర్వహిస్తున్న దేవేందర్, నాయకులు

## వేటగాళ్ల ఉచ్చు తగిలి రైతులకు తీవ్రగాయాలు

కొత్తగూడ, నవంబర్ 21: వేటగాళ్ల ఉచ్చు తగిలి మండలంలోని గుంజేడు సమీపంలో ఇద్దరు రైతులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల కథనం ప్రకారం.. గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి రైతులు సిరబోయిన శ్రీధర్, చిరబోయిన వీరస్వామి పంట పొలాలకు వెళ్తుండగా వేటగాళ్లు వన్యప్రాణుల కోసం పెట్టిన తీగలు తగలడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వీరస్వామిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. శ్రీధర్ స్థానికంగానే చికిత్స పొందుతున్నాడు.

## విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

దామెర, నవంబర్ 21 : విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని డీఈ సౌమ్యా నాయక్ సూచించారు. మండల కేంద్రంలో హనుమకొండ రూరల్ డివిజన్ స్థాయి విద్యుత్ అధికారుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సౌమ్య నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించాలన్నారు. ఆన్‌లైన్ చెల్లింపులపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.